


నల్లగొండ సత్యనిష్ఠ

నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి భువనగిరి

02 సోమవారం నవంబర్ 2026 పేజీలు: 3

ఏమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ప్రజా సంక్షేమ సేవలు అభినందనీయం

మున్సిపల్ చైర్మన్ కోడి శ్రీనివాసులు



చండూర్-అక్టోబర్ 31 (సత్య నిష్ఠ): మునుగోడు నియోజకవర్గ ప్రజలకు, ముఖ్యంగా పేదలు మరియు వృద్ధులకు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగో పాల్ రెడ్డి అందిస్తున్న సేవలు ఎంతో స్ఫూర్తిదాయకం అని చండూరు మున్సిపాలిటీ చైర్మన్ కోడి శ్రీనివాసులు అన్నారు. వృద్ధుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని వారికి ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ చేయడం, నిత్యం ప్రజల మధ్యే ఉంటూ వారి సమస్యలను పరిష్కరిస్తున్న తీరును ప్రజలు అభినందిస్తున్నారు. ఆయన చేస్తున్న ఈ సేవలు నియోజకవర్గ ప్రజల హృదయాల్లో స్థానం సంపాదించుకున్నాయి.

ప్రత్యేక సేవా కార్యక్రమం

ఈ సంక్షేమ కార్యక్రమాలలో భాగంగా, మున్సిపాలిటీ అధ్యక్షులు డాక్టర్ కోడి శ్రీనివాసులు ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. రేపు జరగనున్న ఈ కార్యక్రమానికి లబ్ధిదారుల సౌకర్యార్థం సొంత వాహనాలను ఏర్పాటు చేసి, వారిని సులభంగా తరలించేందుకు తన వంతు సహకారాన్ని అందిస్తున్నారు. పేద ప్రజల సంక్షేమం కోసం నాయకులందరూ సమన్వయంతో చేస్తున్న ఈ కృషి మునుగోడు అభివృద్ధికి ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి నిదర్శనంగా నిలుస్తోంది. ప్రజల నుంచి వస్తున్న ఈ ఆదరణ, నాయకుల సేవా గుణానికి నిలువెత్తు సాక్ష్యం.

లైఫ్ స్టార్ హాస్పిటల్ ప్రథమ వార్షికోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్



చింతపల్లి,1 నవంబర్ (సత్యనిష్ఠ) చింతపల్లి మండలం, మాల్‌లో నిర్వహించిన లైఫ్ స్టార్ హాస్పిటల్ ప్రథమ వార్షికోత్సవంలో పాల్గొన్న దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రామావత్ రవీంద్ర కుమార్ మాట్లాడుతూ... పేద, మధ్యతరగతి ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులో ఉండేలా ఆసుపత్రి యాజమాన్యం కృషి చేయాలని కోరారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం అభినందనీయం అని పేర్కొన్నారు. వైద్య సేవలు ప్రజలకు మరింత చేరువ కావాలని, ఆసుపత్రి భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి యాజమాన్యం, వైద్య సిబ్బంది, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కేంద్ర గ్రంథాలయంలో వట్టికోట ఆళ్వార్ స్వామి జయంతి



నల్లగొండ, నవంబర్ 1 (సత్యనిష్ఠ): నల్లగొండ జిల్లా కేంద్ర గ్రంథాలయంలో వట్టికోట ఆళ్వార్ స్వామి జయంతి ఘనంగా నిర్వహించారు.సంస్థ కార్యదర్శి బి.బాలమ్మ ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.వట్టికోట ఆళ్వార్ స్వామి తన రచనల ద్వారా సమాజంలో అన్యాయాలను ప్రశ్నించి, సాహిత్యాన్ని చైతన్య ఆయుధంగా మలిచారని, ఆయన రచించిన ప్రజల మనిషి నవల తెలుగు సాహిత్యంలో చిరస్థాయిగా నిలిచిందని వక్తలు పేర్కొన్నారు. యువత ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకొని పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో మాజీ చైర్మన్ గాదె వినోద్ రెడ్డి, కవులు మేరెడ్డి యాదగిరి రెడ్డి, పున్న అంజయ్య, కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి, గ్రంథాలయ సిబ్బంది, పాఠకులు, సాహిత్యాభిమానులు పాల్గొన్నారు.

కామ్రేడ్ పొట్ల రామనర్సయ్య త్యాగం చిరస్మరణీయం



సత్యనిష్ఠ ఆర్ సి హుజూర్‌నగర్ గరిడేపల్లి: కామ్రేడ్ పొట్ల రామనర్సయ్య త్యాగం చిరస్మరణీయమని అరుణోదయ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉదయగిరి, ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి గంటా నాగయ్య అన్నారు. కామ్రేడ్ పొట్ల రామనర్సయ్య అమరత్వానికి 50 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఆదివారం మండల పరిధిలోని గడ్డిపల్లి గ్రామంలో ఆయన 50వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి విప్లవ జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అట్టడుగు వర్గం నుంచి వచ్చిన పొట్ల రామనర్సయ్య నాలుగో తరగతి వరకు మాత్రమే చదువుకున్నప్పటికీ సమాజ పరిస్థితులను లోతుగా అధ్యయనం చేసి ప్రజా ఉద్యమాల్లో చురుకైన పాత్ర పోషించారని తెలిపారు. పీడిత ప్రజలను దొరలు, భూస్వాముల దోపిడీ నుంచి విముక్తి చేయాలనే లక్ష్యంతో ప్రజలను ఐక్యం చేసి అనేక పోరాటాలకు నాయకత్వం వహించారని పేర్కొన్నారు. 1967-68లో పశ్చిమ బెంగాల్‌లో ప్రారంభమైన నక్సల్బరీ ఉద్యమం దేశవ్యాప్తంగా ప్రభావం చూపిందని, దాని స్ఫూర్తితో వేలాది మంది విద్యార్థులు, యువకులు, మేధావులు, వైద్యులు, ఉపాధ్యాయులు ప్రజా ఉద్యమాల వైపు ఆకర్షితులయ్యారని వివరించారు. నక్సల్బరీ ఉద్యమ స్ఫూర్తితో పొట్ల రామనర్సయ్య సీపీఐ(ఎంఎల్) పార్టీలో సామాన్య కార్యకర్తగా చేరి ములుగు ప్రాంతంలో పనిచేశారని తెలిపారు. అటవీ, మైదాన ప్రాంతాల్లో ప్రజలను సమన్వయం చేస్తూ ఉద్యమాలను నిర్మించారని అన్నారు. అనంతరం సీపీఐ, సీపీఎం పార్టీలు అనుసరించిన పార్లమెంటరీ రాజకీయ విధానాలను వ్యతిరేకిస్తూ విప్లవ రాజకీయాలకు కట్టుబడి ఉన్నారని పేర్కొన్నారు. ఈ క్రమంలో సీపీఐ(ఎంఎల్) రాష్ట్ర కమిటీ సభ్యుడిగా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించారని గుర్తుచేశారు. 1976 అక్టోబర్ 31న హైదరాబాద్‌లోని మలక్‌పేట ప్రాంతంలో పొట్ల రామనర్సయ్యతో పాటు ఆయన సహచరులు శ్రీపాద శ్రీహరి, గొట్టిముక్కల జానకిరాంరెడ్డి, కుమార్ (నారాయణ)లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారని, అనంతరం వరంగల్ జిల్లా చిలకలగుట్ట అటవీ ప్రాంతంలో చిత్రహింసలకు గురిచేసి 1976 నవంబర్ 1న బూటకపు ఎన్‌కౌంటర్‌లో హతమార్చారని నాయకులు ఆరోపించారు. 50వ వర్ధంతి సందర్భంగా అమరుల స్మృతికి రెండు నిమిషాలు మౌనం పాటించి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ జిల్లా ఉపాధ్యక్షులు వి. నరసింహారావు, కామల్ల శ్రీను, పీవైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి. రవి, హమాలీ యూనియన్ జిల్లా నాయకులు పుల్లెంల సైదులు, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా నాయకులు నరసింహారావు, హుస్సేన్, శ్రీను, పీవోడబ్ల్యూ జిల్లా ఉపాధ్యక్షురాలు రామలింగమ్మ, పద్మ, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ఆల్ ఇండియా రైతు సంఘం మహాసభలు విజయవంతం చేయండి: వైవి



కోదాడ - నవంబర్ 1 (సత్యనిష్ఠ) నవంబర్ 15 ,16 ,17 ,18 తేదీలలో నల్లగొండ జిల్లా కేంద్రంలో జరుగు ఆల్ ఇండియా రైతు సంఘం 36వ మహాసభలు విజయవంతం చేయాలని ,రైతు సంఘం సీనియర్ నాయకులు ఏనుగుల వీరాంజనేయులు కోరారు. ఆదివారం మండలం లోని శ్రీరంగాపురం, చాకిరాల, రామాపురం, ఈకే పేట, తెల్లబెల్లి, గ్రామాల్లో ప్రచారం నిర్వహించిన అనంతరం ఆయన మాట్లాడారు. ఈ మహాసభ లకు దేశ వ్యాప్తంగా ప్రతినిధులు హాజరవు తున్నారని రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలు, రైతు చట్టాలపై, రాష్ట్ర ప్రభుత్వ విధానాలు, చర్చించి భవిష్యత్తు కర్తవ్యాలు రూపొందించు కోనున్నారని, 15వ తారీఖున లక్ష మందితో భారీ ఊరేగింపు జరుగు తుందని, ఈ మహాసభల విజయ వంతం చేసేందుకు గ్రామ గ్రామాన సమావేశాలు నిర్వ హిస్తున్నట్లు వీర అంజనేయులు తెలిపారు.

సదర్ సమ్మేళనాన్ని విజయవంతం చేయండి

సదర్ సమ్మేళనానికి యాదవులు అధిక సంఖ్యలో తరలిరావాలి



కోదాడ - నవంబర్ 1 (సత్యనిష్ఠ) తెలంగాణ రాష్ట్ర యాదవ సంఘం ఆధ్వర్యంలో నవంబర్ 4న రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లో ఇందిరా పార్కు పక్కన జరిగే సదర్ ఉత్సవాలకు యాదవులు అధిక సంఖ్యలో తరలి వచ్చి విజయ వంతం చేయాలని సీనియర్ యాదవ సంఘం నాయకులు ఈదుల కృష్ణయ్య యాదవ్ కోరారు. ఆదివారం కోదాడ పట్టణం లోని వారి నివాసంలో యాదవ సంఘం నాయకులతో కలిసి నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తో పాటు దేశ వ్యాప్తంగా ఉన్న మన యాదవ కుల నాయకులు అందరూ విచ్చేస్తున్నట్లు తెలిపారు. ఎంతో చారిత్రాత్మక ప్రాముఖ్యత కలిగి నటువంటి ఈ ఉత్సవాలకు ఉమ్మడి నల్లగొండ జిల్లాతో పాటు ముఖ్యంగా కోదాడ నియోజకవర్గంలో ఉన్న యాదవులందరూ అధిక సంఖ్యలో తరలి రావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు కట్టే బోయిన శ్రీనివాస్ యాదవ్, సైదిబాబు, బడేటి వెంకటేశ్వర రావు, లిక్కి మోహన్ రావు యాదవ్, బారు వెంకన్న యాదవ్, గడ్డం మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

పేదల సొంతింటి కలను నెరవేరుస్తున్న ప్రభుత్వం

- **అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు**
- **కోదాడ 34వ వార్డులో ఘనంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ శంకుస్థాపన**
- **మున్సిపల్ చైర్ పర్సన్ ఎర్నేని కుసుమ**



కోదాడ - నవంబర్ 1 (సత్యనిష్ఠ) పేద ప్రజల సొంతింటి కలను నెర వేర్చడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని మున్సిపల్ చైర్మన్ ఎర్నేని కుసుమ వెంకట రత్నం బాబు అన్నారు. ఆదివారం పట్టణం లోని 34వ వార్డులో లబ్ధిదారు లకు మంజూరైన 22 ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి వైస్ చైర్మన్ దేవరపల్లి మల్లేశ్వరి, స్థానిక కౌన్సిలర్ గంధం బాలేంద్ర, పాండుతో కలిసి శంకుస్థాపన చేసి మాట్లాడారు. పట్టణంలో అన్ని వార్డుల్లో ఉన్న పేదలందరికీ త్వరలోనే మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి సహకారంతో ఇండ్లు మంజూరు చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. ప్రభుత్వం పేదల సంక్షేమమే ధ్యేయంగా ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసిందని, లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని త్వరగా ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసుకోవాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చింతలపాటి శ్రీనివాసరావు, ఇన్చార్జి కమిషనర్ అనిత, చిలుముల వెంకటేష్, తోట శ్రీను, పగిడిపల్లి ఏసు పాదం, కట్టేబోయిన శ్రీను, రాముడు, పుల్లయ్య, కృష్ణమూర్తి, సత్యవతి, రమేష్, శ్రీనివాస్, శివ, రాణి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

సామాజిక దృక్పథంతో కూడిన వైద్య సేవలు భవిష్యత్తు తరాలకు స్ఫూర్తిదాయకం

- **క్యాన్సర్ బాధిత చిన్నారుల సేవలో డాక్టర్ చందనా కృషి అభినందనీయం**
- **గ్లోబల్ ఎక్సలెన్స్ అండ్ లీడర్‌షిప్ అవార్డు అందుకోవడం గర్వకారణం**



కోదాడ - నవంబర్ 1 (సత్యనిష్ఠ):సామాజిక దృక్పథంతో కూడిన వైద్య సేవలు భవిష్యత్తు తరాలకు స్ఫూర్తిదాయకమని కోదాడ మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్ రావు, పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, సూర్యాపేట జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు, మాజీ డిసిసిబి చైర్మన్ ముత్తవరపు పాండు రంగారావులు కొనియాడారు. ఆదివారం కోదాడ పట్టణంలో ప్రముఖులు ముడియాల భారత్ రెడ్డి మేనకోడలు కూతురు, పీడియాట్రిక్ ఆంకాలజీ వైద్యురాలు డాక్టర్ చందనా మారెడ్డి అంతర్జాతీయ స్థాయిలో అత్యంత ప్రతిష్టాత్మకమైన గ్లోబల్ ఎక్సలెన్స్ అండ్ లీడర్‌షిప్ అవార్డు–2026 అందు కోవడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ పుష్పగుచ్ఛాలు అందజేసి, శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నతనం లోనే క్యాన్సర్ బారిన పడిన చిన్నారులకు ఆస్పత్రిలో డాక్టర్ చందనా అందిస్తున్నవిశేష వైద్య సేవలు, సామాజిక దృక్పథం ఎంతో గొప్పవని ప్రశంసించారు. వివిధ దేశాల నుంచి అనేక మంది నిపుణులు పోటీపడగా, మెడికల్ విభాగంలో భారత దేశం నుంచి ఎంపికైన ఏకైక వైద్యురాలిగా నిలిచి బ్యాంకాంక్‌లో ఈ అవార్డు అందు కోవడం రాష్ట్రానికే గర్వకారణ మన్నారు. వైద్య రంగానికి మంచి సేవా గుణంతో ముందు కెళ్తున్న డాక్టర్ చందనా భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ముడియాల భారత్ రెడ్డి, రావెళ్ల సీతారామయ్య, డాక్టర్ సుబ్బారావు, పారిశ్రామికవేత్త చిన్నపరెడ్డి, పెదనాటి వెంకటేశ్వరరావు, మారెడ్డి అంజిరెడ్డి, జయంతి, వీరారెడ్డి, కొండ రామస్వామి రెడ్డి, న్యాయవాది నాగార్జున, లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

దేవులపల్లి అశోక్ కుమార్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న పోచంపల్లి రమణారావు



నాగోల్, నవంబర్ 1 (సత్యనిష్ఠ):తెలంగాణ బ్రాహ్మణ సంఘ సమాఖ్య రాష్ట్ర సంయుక్త కార్యదర్శి దేవులపల్లి అశోక్ కుమార్ 70 వసంతాలు పూర్తి చేసుకుని 71వ సంవత్సరంలోకిఅడుగుపెడుతున్న సందర్భంగా నాగోల్ లోని ఆయన స్వగృహంలో జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ వేడుకల్లో పాల్గొన్న పోచంపల్లి రమణారావు అశోక్ కుమార్ ను శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయన పరిపూర్ణ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో నిండు నూరేళ్లు ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు దేవులపల్లి రంగారావు, చకిలం నరసింహారావు, మంత్రి లీలా బాయి, కట్టెకోల యాదగిరిరావు, అశోక్ కుమార్ సతీమణి దేవులపల్లి రమాదేవి, కుమారుడు దేవులపల్లి కౌశిక్, పసునూరి సురేష్ కుమార్, బ్రాహ్మణ పెద్దలు, శ్రీవైష్ణవి చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నల్గొండ గడ్డపై పీఆర్టీయూ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సమావేశానికి సన్నాహాలు



హైదరాబాద్, నవంబర్ 1 (సత్యనిష్ఠ): హైదరాబాద్‌లోని ఖైరతాబాద్ జిల్లా పరిషత్ హాల్ లో పీఆర్టీయూ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిగింది.ఈ సమావేశంలో పీఆర్టీయూ తెలంగాణ నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మపాల గిరిబాబు ఆధ్వర్యంలో తదుపరి రాష్ట్ర కార్యవర్గ సమావేశాన్ని నల్గొండలో నిర్వహించాలని కోరుతూ రాష్ట్ర శాఖకు విజ్ఞాపన పత్రం అందజేశారు. నల్గొండలో సమావేశం నిర్వహిస్తే జిల్లాలో సంఘం మరింత బలోపేతం అవుతుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గాదె లింగస్వామి, చెన్నోజు కలింగాచారి, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఓటు బచావో-దేశ్ బచావో మహార్యాలీలో పాల్గొన్న నల్లగొండ డీసీసీ అధ్యక్షుడు పున్న కైలాష్

ఢిల్లీ, నవంబర్ 1 (సత్యనిష్ఠ): ఓటు హక్కు పరిరక్షణే లక్ష్యం, ప్రజాస్వామ్య పరిరక్షణే ధ్యేయంగా న్యూఢిల్లీలోని చారిత్రాత్మక రామ్ లీలా మైదానంలో శనివారం నిర్వహించిన 'ఓటు బచావో – దేశ్ బచావో' మహార్యాలీలో నల్గొండ డీసీసీ అధ్యక్షుడు పున్న కైలాష్ పాల్గొన్నారు.ఈ ర్యాలీలో నల్గొండ జిల్లా ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ రెడ్డి, డైరీ కార్పొరేషన్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డిలతో కలిసి ఆయన



పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓటు హక్కును పరిరక్షించడం, ప్రజాస్వామ్య విలువలను కాపాడటం, రాజ్యాంగ స్ఫూర్తిని నిలబెట్టడం లక్ష్యంగా నిర్వహిస్తున్న ఈ మహార్యాలీ ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం సాగుతున్న పోరాటంలో కీలకమైందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షుడు జిల్లపల్లి పరమేష్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు బోడ స్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల రాజేందర్ రెడ్డి, పోసిరెడ్డి సంతోష్ రెడ్డి, కుకుడాల బాలకృష్ణ, గోపిశెట్టి రాంబాబు, జిల్లా కార్యదర్శి పగిళ్ల రాజు, పళ్ళ రవి తేజ, సూర ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

రిటైర్డ్ పోలీసుల సంక్షేమానికి ప్రత్యేక కార్యాలయంశంకుస్థాపన చేసిన సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ



సూర్యాపేట, నవంబర్ 1(సత్యనిష్ఠ): రిటైర్డ్ పోలీస్ ఆఫీసర్స్ అండ్ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయ భవన నిర్మాణానికి జిల్లా ఎస్పీ నరసింహ శంకుస్థాపన చేశారు. రిటైర్డ్ పోలీసులు సమాజంలో గౌరవప్రదంగా ఉండాలని, వారి సంక్షేమానికి సహకరిస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవస్థాపకుడు కృష్ణారెడ్డి, అధ్యక్షుడు దామోదర్ రెడ్డి, కార్యదర్శి పి.పుల్లయ్య, వైస్ ప్రెసిడెంట్ శంకర్ గౌడ్, జిల్లా పోలీస్ వైస్ ప్రెసిడెంట్ శంకర్ నాయక్, జనరల్ సెక్రటరీ వై.కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

దక్షతా పతకాలు సాధించిన తెలంగాణ పోలీసులకు బీసీ జేఏసీ అభినందనలు:జాజుల లింగం గౌడ్



హైదరాబాద్, నవంబర్ 1 (సత్యనిష్ఠ): కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన దక్షతా పతకాలను సాధించిన తెలంగాణ రాష్ట్రానికి చెందిన 24 మంది పోలీసు అధికారులకు, సిబ్బందికి బీసీ జేఏసీ పక్షాన హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నామని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. పోలీసు శాఖలో విధులు నిర్వహిస్తూ ప్రజల రక్షణ, శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణలో అంకితభావంతో పనిచేస్తూ తమ ప్రతిభను చాటుకున్న పోలీసు సిబ్బందికి ఈ పతకాలు దక్కడం గర్వకారణ మని పేర్కొన్నారు. విధి నిర్వహణలో నిబద్ధత, క్రమశిక్షణ, సేవాభావంతో పనిచేసే పోలీసు సిబ్బందిని ప్రభుత్వం గుర్తించి ప్రోత్సహించడం అభినందనీయ మని, ఈ అవార్డులు మరింతమంది పోలీసు అధికారులకు స్ఫూర్తినిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు మద్దతు ఇవ్వండి : దేవి ప్రసాద్, కంచర్ల పిలుపు



నల్లగొండ, నవంబర్ 1 (సత్యనిష్ఠ): భూగర్భ జలవనరుల శాఖ సూపరింటెండెంట్ ఆకునూరు లక్ష్మయ్య పదవీ విరమణ సన్మాన సభలో మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, టీఎన్జీవో మాజీ అధ్యక్షుడు గుండవరపు దేవి ప్రసాద్ రావు పాల్గొన్నారు.దేవి ప్రసాద్ మాట్లాడుతూ కేసీఆర్ హయాంలో టీఎన్జీవోలకు 43% ఫిట్ మెంట్ ఇచ్చారని, కాంగ్రెస్ ప్రభుత్వం 180 మంది ఉద్యోగులను సస్పెండ్ చేసి కక్ష సాధిస్తోందని విమర్శించారు. వచ్చే గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో కాంగ్రెస్ కు బుద్ధి చెప్పి బీఆర్ఎస్ కు మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు.కంచర్ల భూపాల్ రెడ్డి మాట్లాడుతూ టీఎన్జీవో హాల్ లో జరగాల్సిన సభను రాజకీయ కారణాలతో అడ్డుకోవడం శోచనీయమని, లక్ష్మయ్యను బీఆర్ఎస్ లోకి ఆహ్వానిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో నల్లగొండ నగర బీఆర్ఎస్ అధ్యక్షుడు భువనగిరి దేవేందర్, కంచనపల్లి రవీందర్ రావు, కొండూరు సత్యనారాయణ, కార్పొరేటర్లు కొండూరు దీపికా ప్రవీణ్ రెడ్డి, బాణావత్ దీప్లా, రావుల శ్రీనివాస్ రెడ్డి, జమాల్ ఖాద్రి, పెరిక కరణ్ జయరాజ్, యాట జయప్రద రెడ్డి, జిల్లా టీఎన్జీవో మాజీ అధ్యక్షుడు శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్



పి.ఎ.పల్లి. నవంబర్ 1 (సత్యనిష్ఠ): పి.ఎ.పల్లి గ్రామానికి చెందిన ఘనపురం దేవేందర్ – అనసూర్య దంపతుల కుమారుడు అజయ్ కుమార్ – శివానిల వివాహ వేడుకల్లో దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రామావత్ రవీంద్ర కుమార్ పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు. వారి వైవాహిక జీవితం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో నిండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు వెలుగూరి వల్లపురెడ్డి, సర్పంచ్ లు కునెడ్డి రాజశేఖర్ రెడ్డి, రైన్ బోయిన శ్రీను, నగేష్, రామావత్ కిషన్ నాయక్, బొడ్డుపల్లి మహేందర్, తోటకూరి పరమేష్, ఎర్ర యాదగిరి, రామావత్ శ్రీను, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ నాయకుడి కుమారుడి వివాహానికి హాజరైన బీజేపీ నాయకులు



మునుగోడు, నవంబర్ 1 (సత్యనిష్ఠ): బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు పెంబళ్ల జానయ్య అన్న కుమారుడి వివాహ వేడుక రేణుకా ఎల్లమ్మ ఫంక్షన్ హాల్ లో జరిగింది. ఈ వేడుకకు బీజేపీ లేబర్ సెల్ జిల్లా కో-కన్వీనర్ మాదగోని నరేందర్ గౌడ్, దళిత మోర్చా మండల అధ్యక్షుడు పెర్లుమాండ్ల రాము, లేబర్ సెల్ మండల కన్వీనర్ పోలే వేంకటేశ్వర్లు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

మానవత్వం చాటుకున్న పూర్వ విద్యార్థులు సాయం

మృతుడి కుటుంబానికి రూ.65,300 ఆర్థిక

నల్లగొండ రూరల్, నవంబర్ 1 (సత్యనిష్ఠ): కట్టంగూర్ ఆదర్శ గురుకుల విద్యాలయంలో 2004-05 పదో తరగతి బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థి, నల్లగొండ మండలం దండంపల్లి గ్రామానికి చెందిన మల్లెబోయిన వెంకన్న ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు.ఈ విషయం తెలుసుకున్న ఆయన పూర్వ విద్యార్థి మిత్రులు, అప్పటి ప్రిన్సిపాల్ కొంక ప్రవీణ్, కరస్పాండెంట్ బుడిగే సైదులు స్పందించి



మానవత్వాన్ని చాటుకున్నారు. 2004-05 బ్యాచ్ పూర్వ విద్యార్థులతో పాటు ఇతర దాతల సహకారంతో మొత్తం రూ.65,300 సేకరించి ఆదివారం వెంకన్న కుటుంబ సభ్యులకు అందజేశారు.ఆపద సమయంలో తమతో కలిసి చదువుకున్న మిత్రుడి కుటుంబానికి అండగా నిలిచిన తీరు పలువురి ప్రశంసలు అందుకుంది. ఈ కార్యక్రమంలో కొంక ప్రవీణ్, పోగుల శ్రీను, మల్లెబోయిన శ్రీను, వెంకన్న కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.